# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 321
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
అక్టోబర్ 06, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## ఆర్ఎస్ఎస్ నూరేళ్ల ఉత్సవాలు హాస్యాస్పదం




2లో..

- స్వాతంత్ర్య ఉద్యమంలో వారి ఆనవాళ్లే లేవు
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



## కొత్త పార్టీలోకి బీసీ ఉద్యమనేతలు

- రహస్య ప్రదేశంలో సమావేశం
- వరంగల్ కేంద్రంగా కసరత్తు

ప్రతీ ఉద్యమానికి ఊపిరిలూదే పోరాటాల ఖిల్లా వరంగల్ జిల్లా ఇప్పుడు బీసీ ఉద్యమానికి కొత్త వెలుగు నింపనుంది. ఉత్తర తెలంగాణలో అందునా వరంగల్ లో మొదలయ్యే ప్రతీ పోరాటానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. వరంగల్ లో జరిగే పోరాటాల అంచనాను బట్టే రాష్ట్రంలో ఏ ఉద్యమానికైనా ఒక స్పష్టమైన అంచనా వస్తుందనేది రాజకీయ విశ్లేషకులు సైతం అంగీకరించే విషయం. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ తర్వాత ఊపందుకున్న బీసీ ఉద్యమాలకు వరంగల్ కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. అందుకే అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్ పార్టీలు కూడా వరంగల్ బీసీ ఉద్యమాలను ఒక ప్రత్యేక శ్రద్ధతో గమనించడమే కాకుండా బీసీ ఉద్యమాలను అంటిపెట్టుకుని కదులుతున్నారు. గత సంవత్సర కాలంగా వరంగల్ బీసీ ఉద్యమాలను పరిశీలిస్తే చట్టసభల్లో బీసీ వాటా కోసం 400 కిలోమీటర్ల పాదయాత్ర, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష, బీసీ లిటరరీ ఫెస్టివల్స్ నిర్వహణ, బీసీ బాకీ కార్డ్ పోరాటాల లాంటి ఉద్యమాలకు వరంగల్ పుట్టినిల్లు కావడం గమనించదగిన విషయం. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు బీసీ నినాదంతో మొట్టమొదటి భారీ బహిరంగ సభకు కూడా వరంగల్ వేదికైంది. అలాంటి పోరాట ఖిల్లా వరంగల్ లో బీసీ రాజకీయ కదలికలు వేగంగా టర్న్ తీసుకుంటున్నాయి.

ఇటీవల ఒక బీసీ పార్టీ నినాదం విషయంలో కూడా వరంగల్ బీసీ ఉద్యమకారుల స్పిరిట్ రాష్ట్రం అంతా చూసింది. ఈ దిశలో ప్రముఖ బీసీ కమిటెడ్ ఉద్యమకారులు, యూనివర్సిటీ అధ్యాపకులు, న్యాయవాదులు, విద్యా సంస్థల అధిపతులు, ప్రముఖ పూర్వ విప్లవ నేతలు ఇటీవల తెలంగాణలో ఏర్పడిన కొత్త పార్టీలో చేరబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నగరంలోని రహస్య ప్రదేశంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మొదలుకుని రెండు సార్లు టీఆర్ఎస్ ను అధికారంలోకి తేవడం.. మళ్ళీ అదే బీఆర్ఎస్ ను పడగొట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో వరంగల్ ది కీలక పాత్ర. అలాంటి వరంగల్ నుంచి కొత్త పార్టీలోకి బీసీ కమిటెడ్ ఉద్యమకారులు చేరడం వల్ల తెలంగాణ రాజకీయ చిత్రపటంలో పెను మార్పులు సంభవించనున్నాయి.

–వరంగల్ వాయిస్, వరంగల్



8లో..


## బీఆర్ఎస్ ది దోఖా కార్డ్

- బాకీ అనే పదం ఎత్తే అర్హత వారికి లేదు
- మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది వారే
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




# సందిగ్ధత

GWMC
GREATER WARANGAL MUNICIPAL CORPORATION
వరంగల్ మహా నగర పాలక సంస్థ




- గ్రేటర్ నూతన కార్యాలయం నిర్మాణంపై అయోమయం
- పాతది కూల్చి.. కొత్తది కట్టాలంటున్న జనం
- కమిషనర్ చొరవతో వడివడిగా అడుగులు
- రూ.32.50కోట్ల కేటాయింపు
- ఎన్నికల కోడ్ ముగియగానే శంకుస్థాపన
- హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వరంగల్ మహా నగరపాలక సంస్థ నూతన పరిపాలన భవన నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. బల్దియా కమిషనర్ గా చాహత్ బాజ్ పాయ్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి అభివృద్ధి పనుల్లో వేగం పెరిగింది. ప్రజలకు మెరుగైన పాలన అందించేలా అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం రూ.32.50 కోట్ల వ్యయంతో నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే నూతన భవనం ఎక్కడ నిర్మించాలన్న సందిగ్ధత కొనసాగుతోంది. గతంలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ప్రధాన రహదారులను ఆనుకొనే నిర్మించినందున బల్దియా కార్యాలయాన్ని కూడా పాత భవనాన్ని కూల్చివేసి అక్కడే నిర్మించాలన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే హనుమకొండ పాత కలెక్టరేట్ స్థానంలోనే కొత్తది నిర్మించారు. అదే విధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, హనుమకొండ నక్కల గుట్ట ప్రాంతంలోని అత్యాధునిక విద్యుత్ భవన్ కూడా పాత కార్యాలయాల స్థానంలోనే కొత్తవి కట్టారు. వరంగల్ లో నూతన కలెక్టరేట్ కూడా ప్రధాన రహదారి పక్కనే నిర్మిస్తున్నారు. ఇదే ఒరవడిని కొనసాగించి నూతన కార్పొరేషన్ భవన నిర్మాణాన్ని పాత కార్యాలయం స్థానంలోనే నిర్మించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఈ విషయంలో మేయర్, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల ఒత్తిడిని పరిగణలోకి తీసుకోకుండా కమిషనర్ నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

-వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..

